NATIONAL SENIOR CERTIFICATE EXAMINATION
NOVEMBER 2008

# TELUGU FIRST ADDITIONAL LANGUAGE: PAPER II

Time: 2 hours 70 marks

---

**PLEASE READ THE FOLLOWING INSTRUCTIONS CAREFULLY**

1. This paper consists of 11 pages.
2. Read the instruction to each question carefully.
3. Answer all questions taking note of any choices given.
4. All answers in **TELUGU**.

---

IEB Copyright © 2008 

# పేపర్ 2

**ఈ పేపర్‌లో 3 భాగములు ఉన్నాయి**
**(short story, drama, poetry).**
**మీరు వాటిలో ఏ రెండు భాగములయినా**
**తీసుకొని వ్రాయండి.**

IEB Copyright © 2008

# 1-వ భాగము

## సయాల్ సాహసం



బాల్యంలోనే సాహసం చూపి ఎంతో మంది పిల్లలు జాతీయ బహుమతి అందుకున్నారు. వారిలో 'సయాల్ లహ్నబాయ్' ఒకరు. ఆమె గుజరాత్ రాష్ట్రంలో 'బరాఅతడ్' గ్రామంలో జన్మించింది. వీరిది ఆదిమవాసి కుటుంబం. ఈమె తండ్రి కార్మికుడు. ఈమెకు ఇద్దరు సోదరులు, ఒకసోదరి. సయాల్‌కు చదువు, ఆటలు, సంగీతమంటే చాల ఇష్టం. అదే గ్రామంలో నిర్మల అనే అమ్మాయి ఉండేది. ఆమె సయాల్‌కు మంచి స్నేహితురాలు. నిర్మలకు కూడా ఆటలంటే ఇష్టం. వీలు చిక్కినప్పుడల్లా వారు అడవికి వెళ్ళి ఆడుకునేవారు.

ఆ రోజు సెలవు దినం. సయాల్, నిర్మల ఆడుకోడానికి అడవికి వెళ్ళారు. అక్కడ దాగుడుమూతలు ఆడారు. అప్పుడు "హిస్... హిస్..." అనే శబ్దం వినబడింది. ఒక కొండచిలువ ఒక్కసారిగా నిర్మల కాళ్ళను చుట్టివేసింది. ఆమె బిగ్గరగా కేకలు వేసింది.

నిర్మల కేకలు విన్న సయాల్ పరుగుపరుగున వచ్చిచూసింది. దగ్గర ఉన్న కర్రతో కొండచిలువను బాదింది. కాని అది నిర్మలను వదలలేదు. సయాల్ "కొండచిలువ విషజంతువు కాదని. భయపడవద్దని" నిర్మలకు ధైర్యం చెప్పింది. తన చేతిని కొండచిలువ నోటి దవడలకు అడ్డంగా పెట్టింది. బాగా నొక్కింది. దానికి ఊపిరి సలపకుండా చేసింది. ఉక్కిరిబిక్కిరి అయిన కొండచిలువ నిర్మలను వదలివేసింది. నిర్మల తప్పించుకొని పరుగెత్తింది. సయాల్ కూడా నేర్పుగా ఒక్క ఉదుటున తన చేతిని వెనక్కి లాగేసుకొని పరుగెత్తింది. సయాల్ సాహసంతో తనను కాపాడినందుకు నిర్మల కృతజ్ఞతలు తెలిపింది.

బాలలూ చూశారా! సయాల్ ఎంత సాహసాన్ని చూపిందో! ఆమె సాహసానికి మెచ్చి అప్పటి మన ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఆమెకు జాతీయ బహుమతి అందజేసింది.

IEB Copyright © 2008

1.1 **ఈ కింది పదాలకు అర్థాలు ఈ పుస్తకం చివర ఎక్కడ ఉన్నాయో గుర్తించి, రాయండి :**

కార్మికుడు, బాదటం, నేర్పు, కృతజ్ఞతలు (4)

1.2 **కింది వాక్యాలను వరుసలో పెట్టండి :**

- సయాల్ కొండచిలువను ఊపిరి సలపకుండా చేసింది.
- సయాల్ స్నేహితురాలు నిర్మల
- కొండచిలువ నిర్మల కాళ్ళను చుట్టివేసింది.
- సయాల్, నిర్మల ఆడుకోవడానికి అడవికి వెళ్ళారు.
- సయాల్ కొండచిలువను కర్రతో కొట్టింది.
- కొండచిలువ ఉక్కిరిబిక్కిరై నిర్మలను వదిలివేసింది.
- సయాల్ తన చేతిని వెనక్కు తీసుకొని పరుగెత్తింది. (7)

1.3 **సరియైన మాటను బ్రాకెట్టులో రాయండి :**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1.3.1 | భయం | బయం | భమం | [ ] | |
| 1.3.2 | నిర్మల | నిర్యల | నిర్శల | [ ] | |
| 1.3.3 | శబ్ధం | శబ్దం | సబ్దం | [ ] | |
| 1.3.4 | ధైర్యం | దైర్యం | దైరం | [ ] | |
| 1.3.5 | క్రుతజ్ఞత | కృతబ్యత | కృతజ్ఞత | [ ] | (5) |

1.4 ఉదా. ఇలాంటి పదాలను మరికొన్ని రాయండి:

1.4.1 పరుగు...................... పరుగుపరుగున

1.4.2 వెంట ..........................................

1.4.3 తొందర ..........................................

1.4.4 దగ్గర.......................................... (4)

1.5 **కింది వాక్యాలను చదివి పాఠం ఆధారంగా సరిగా రాయండి :**

1.5.1 నిర్మలకు వంట చేయటం ఇష్టం.

1.5.2 సయాల్, నిర్మల ఆడుకోవడానికి పట్నం వెళ్ళారు.

1.5.3 సయాల్‌కు ముగ్గురు సోదరులు.

1.5.4 నిర్మల కొండ చిలువను కర్రతో కొట్టింది.

1.5.5 సయాల్ రాష్ట్ర బహుమతి అందుకొన్నది. (15)

**35 marks**

IEB Copyright © 2008

# 2-వ భాగము

## నాటకము : ధ్రువ

క్రింద ఇచ్చిన ధ్రువ నాటకంలో భాగం చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.

### రంగము - 2

(అంతఃపురంలో - ఇంకో గదిలో, సురుచీదేవి, కొడుకు ఉత్తముడు)

ఉత్తముడు : అమ్మా ! నాకు జోడు గుర్రాల బండి చేయిస్తానన్నావు. చేయించవూ ?

సురుచి : అలాగే నాయనా. నాన్నగారితో చెప్పి చేయిస్తాలే.

ఉ : అమ్మా ! మాంచి గుర్రబ్బండి, నాన్నగారిలాంటి గుర్రబ్బండి చేయించవూ ?

సురు : అలాగే నాయనా....నాన్నగారు రానీ.

ఉ : అమ్మా-నాన్నగారు ఇంకా రాలేదేమీ ?

సురు : అదుగో-మాటలోనే వస్తున్నారు.

*(ఉత్తానపాదుడు ప్రవేశం)*

ఏమండీ- ఇంత ఆలస్యంగా వచ్చారూ ?

ఉత్తాన : ఏమీలేదూ. మన మంత్రిగారితో రాజకీయవిషయాలు మాట్లాడుతూ ఆలశ్యం అయింది, ఏమీ ?

ఉ : నాన్నగారూ ! నాన్నగారూ ! నాకు మాంచి గుర్రబ్బండి చేయించరూ ?

ఉత్తాన : అలాగే నాయనా !... రా ... ఇలారా ! నా తొడ మీద కూచో. నా బంగారు తండ్రి! ఏదీ ముద్దు.

*(ముద్దు పెట్టుకుంటాడు)*

ఉ : నాన్నగారూ ! నా గుర్రబ్బండికి రెండు తెల్లటి గుర్రాలు కొనండేం !

ఉత్తానా : అలాగే నాయనా. కొంటానుగాని, గుర్రబ్బండితో ఏంచేస్తావు ?

ఉ : నేనేం... నేను ఆ బండి ఎక్కి చక్కా షికారు వెళ్తాను ; ధ్రువుడు అన్నయ్యని కూడా ఎక్కిస్తాను.

సురుచి : ధ్రువుడ్ని ఎక్కిస్తావా ? వాడి మొహానికి గుర్రబ్బండి ఒకటి !

ఉ : అదేమిటి అమ్మా అలా అంటావు ! ధ్రువన్నయ్య చాలా మంచివాడు....నాన్నగారూ ! ధ్రువన్నయ్యకికూడా ఒక బండీ కొనరూ !

ఉత్తానా : అలాగే నాయనా !

ఉ : అదుగో ధ్రువన్నయ్య కూడా ఇక్కడికే వస్తున్నాడు. అన్నయ్యా ! అన్నయ్యా ! ... ఇలా రా !

ధ్రువ : (ప్రవేశించి) నాన్నగారూ ! ఇక్కడా వున్నారు !

ఉ : అన్నయ్యా ! ఇలారా ! నాన్నగారి ఒళ్ళో కూచో. నేను యీ తొడమీద. నువ్వు ఆతొడమీదా.

*(ధ్రువుడు నాన్నగారి దగ్గరికి వెళ్తూ వుంటాడ*

సు : ఏయ్ ! ధ్రువా ! ఎక్కడికి అలాగ !

2.1 కొడుకు ఉత్తముడు అమ్మ సురుచీదేవిని ఏమి కావాలని అడిగెను ? (5)

2.2 ఉత్తముడు ఎక్కడ కూర్చున్నాడు ? (5)

2.3 ధ్రువుని అమ్మ పేరు ఏమిటి ? (5)

2.4 ధ్రువుడు తండ్రి తొడ మీద కూర్చున్నాడా లేదా ? (అవునా/కాదా) (5)

2.5 ధ్రువుడు నాన్నగారి తొడపై కూర్చోవటానికి ప్రయత్నించినప్పుడు సరుచీదేవి ఏమి అనెను ? (5)

2.6 ఈ కథలో మీరు ధ్రువుడిని గురించి తెలుసుకున్నది ఏమిటి? మీ జవాబు ఐదు వాక్యములలో వ్రాయండి. (10)

**35 marks**

IEB Copyright © 2008

## 3-వ భాగము

ఈ భాగంలో రెండు పద్యములుఉంటాయి.
రెండు పద్యాలకు సంబంధించిన ప్రశ్నలు
మీరు వ్రాయాలి.
రెండు పద్యాలకు కలిపి <u>మార్కులు : 35</u>

## 3.1 శ్రీరామచంద్రుడు



ఆకాశములో రాకా చంద్రుడు
వన్నెల చిన్నెల వెన్నెలకురిసెను

భూలోకములో బాలకుడొక్కడు
కన్నుల విందుగ కాంచెను చంద్రుని

కాంచిన తోడనె కరములు చాచెను
కాని అందునా గగన బింబములు ?

కరముల కందని గగన బింబమును
కోరి బాలకుడు మారాం చేసెను

అందరాని ఆ చందురునే తన
కిమ్మని బాలుడు ఏడువసాగెను

ఎన్నో బొమ్మలు ఎన్నో సొమ్ములు
ఎన్ని తెచ్చినా అన్ని వలదనె

తల్లి చెప్పినా తండ్రి చెప్పినా
ఎందరు చెప్పిన ఏడుపు మానడు

అపుడా బాలుని అల్లరిమాన్పగ
మంచి ఉపాయము నెంచిరి అందరు

ఆతని చేతికి అద్దము నిచ్చిరి
అద్దము లోపల అగపడె చంద్రుడు

ఆకాశములో అది శశి బింబము
శిశువు చేతిలో శశి ప్రతిబింబము

అది గని నవ్వెను ముదమున బాలుడు
అది గని నవ్విరి అమ్మా నాన్నా

అది గని జాబిలి ఆనందించెను
ఆనందించిన వఖిల జగమ్ములు

మీరెరుగుదురా మారాంచేసిన
గారపు బాలుడు శ్రీరాముడనీ

చంద్రునికై చేజాచెను కావున
రామచంద్రుడను నామము కలిగెను.

—నండూరి రామమోహనరావు

3.1.1 ప్రశ్నలు

(i) బాలుడు ఏమని మారాం చేశాడు?

(ii) ఏ ఉపాయంతో బాలుని అల్లరి మాన్పారు?

(iii) ఆ బాలుని పేరేమి? చంద్రునికై చేతులు జాచెను కాబట్టి, అతనికి ఇంకొక పేరు వచ్చెను. ఏమిటది? (6)

3.1.2 ఈ క్రింది ఖాళీలను సరియైన పదాలతో పూరించండి:

(i) చందమామ కావాలని రాముడు ______ చేశాడు.

(ii) అద్దంలో ______ కనిపించాడు. (2)

3.1.3 ఈ క్రింది పదాలను సొంత వాక్యాలలో ఉపయోగించి వ్రాయండి:

(i) కనుల పండు

(ii) మారాం చేయు (4)

3.1.4 ఈ క్రింది వాక్యాల్లోని క్రియాపదాలు ఏ కాలాన్ని తెలుపుతున్నాయో గుర్తించండి:

(i) నేను వ్రాస్తున్నాను.

(ii) నేను వ్రాసాను.

(iii) నేను వ్రాస్తాను. (3)

**[15]**

IEB Copyright © 2008

## 3.2 ఋతువులు





### ఋతువులు

వసంతఋతువు వచ్చింది
వసుధకు అందం తెచ్చింది
పచ్చనిపచ్చని చిగుళ్లతో
పరవశాన్ని కలిగించింది.

గ్రీష్మఋతువు వచ్చింది
ఎండలు మెండుగ తెచ్చింది
మండే సూర్యుని జ్వాలలతో
మలమల జగతిని మాడ్చింది.



వర్షఋతువు వచ్చింది
వానలు వరదలు తెచ్చింది
ఊటల నీటిని నింపింది
ఉర్వికి ఊరట నిచ్చింది.






IEB Copyright © 2008

## 3.2 ప్రశ్నలు

3.2.1 జతపర్చండి, రాయండి.

| | | |
|---|---|---|
| (i) | వసంత ఋతువులో | వానలు కురుస్తాయి |
| (ii) | వర్షఋతువులో | ఎండలు ఎక్కువ |
| (iii) | గ్రీష్మ ఋతువులో | చలి ఎక్కువ |
| (iv) | శరదృతువులో | చల్లని వెన్నెల |
| (v) | హేమంత ఋతువులో | చెట్లు ఆకులు రాలుతాయి |
| (vi) | శిశిర ఋతువులో | చెట్లు చిగురిస్తాయి |

ఉదా : వసంత ఋతువులో చెట్లు చిగురిస్తాయి. (12)

3.2.2 **ఆలోచించండి. జవాబు (చెప్పండి) రాయండి :**

(i) - వసంత ఋతువు ఎందుకు అందంగా ఉంటుంది ?

(ii) - శరదృతువులో ఆకాశం ఎలా ఉంటుంది ?

(iii) - ఏ ఋతువు మీకిష్టం ? ఎందుకు ?

(iv) - వర్షాకాలంలో వానలు కురవకపోతే ఏమౌతుంది ? (8)

**35 marks**

**Total: 70 marks**

IEB Copyright © 2008